
TELUGU NEWS TIMES
# తెలుగు న్యూస్ టైమ్స్
జాతీయ దిన పత్రిక

J.M.Nayudu
Cell: 91 9840066999
Sai Charan Comfort Inn
(Luxury Service Apartments)
Plot No. 1286 & 1345, 5th Street, Golden Colony, Anna Nagar West Extn., Mugappair, Chennai-50.
Mobile : +91 9840089859, E-mail : saicomfortinn@gmail.com

సంపుటి : 3 | సంచిక : 256 | మంగళవారం 7 జనవరి 2025 | పేజీలు : 4 | వెల రూ. 3 | ఎడిటర్ : సిహెచ్. ముకుంద రావు | 9043514736, 9840467131 | online E-paper

# భారత్‌లో హెచ్‌ఎంపీవీ వైరస్

- బెంగళూరులో ఇద్దరికి సోకినట్లు నిర్ధారణ
- చైనా నుంచి పుట్టుకొచ్చిన మరో ప్రాణాంతక వైరస్
- కుంభమేళాకు పొంచి ఉన్న ముప్పు



**తెలుగు న్యూస్ టైమ్స్ :** చైనాలో హెచ్‌ఎంపీవీ కలకలం సృష్టిస్తోన్న వేళ.. భారత్‌లో ఆ వైరస్‌ను గుర్తించారు. కర్ణాటకలో రెండు కేసులు వెలుగు చూసినట్లు ఐసీఎంఆర్ వెల్లడించింది. గుజరాత్‌లో ఒక కేసు నమోదైంది. బెంగళూరులో 3, 8 నెలల వయసున్న ఇద్దరు చిన్నారులకు వైరస్ నిర్ధరణ కాగా.. అహ్మదాబాద్‌లో రెండు నెలల బాలుడికి వైరస్ సోకినట్లు తేలింది. "దేశవ్యాప్తంగా శ్వాసకోశ వ్యాధుల విషయంలో ఐసీఎంఆర్ సాధారణ పర్యవేక్షణలో భాగంగా ఈ రెండు కేసులు వెలుగు చూశాయి" అని కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించింది. భారత్‌తో సహా ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల్లో ఈ వైరస్ వ్యాప్తిలో ఉందని, దానికి సంబంధించిన కేసులు నమోదయ్యాయని తెలిపింది. దీనిపై ఆందోళన అవసరం లేదని పేర్కొంది. కాగా.. బెంగళూరులో మూడు నెలల చిన్నారి వైరస్ నుంచి కోలుకొని ఆస్పత్రి నుంచి డిశ్చార్జి కాగా.. మరో చిన్నారి చికిత్స పొందుతోంది.

ఇదిలా ఉంటే.. రాజస్థాన్‌కు చెందిన రెండునెలల బాలుడు శ్వాసకోశ సమస్యలతో అహ్మదాబాద్‌లోని ఓ ఆసుపత్రిలో చేరాడు. పరీక్షించిన వైద్యులు హెచ్‌ఎంపీవీ పాజిటివ్‌గా గుర్తించారు. అయితే, డిసెంబర్ 26న దీనిని గుర్తించినప్పటికీ.. ఈ విషయాన్ని సదరు ప్రైవేటు ఆసుపత్రి ఆలస్యంగా తెలియజేసిందని అహ్మదాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఇన్‌ఛార్జ్ వైద్యాధికారి భావిన్ సోలంకీ వెల్లడించారు. ప్రస్తుతం అతడిని ఐసోలేషన్‌లో ఉంచామన్నారు. హెచ్‌ఎంపీవీ బయటపడిన నేపథ్యంలో ప్రజలు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని గుజరాత్ ఆరోగ్యశాఖ మంత్రి రిషికేశ్ పాటిల్ వెల్లడించారు. అయితే వైరస్ వెలుగు చూసిన దేశాల్లో వీరి కుటుంబాలు ఎలాంటి ప్రయాణాలు చేయలేదని తెలిపింది. చైనాలో కనిపించిన రకం ఇదీ ఒకటేనా..? కాదా..? తెలియాల్సి ఉంది.

**ఫ్లూ, శ్వాసకోస వ్యాధుల మాదిరిగానే...**

హెచ్‌ఎంపీవీ వైరస్ లక్షణాలు కూడా ఫ్లూ, ఇతర శ్వాసకోశ ఇన్ఫెక్షన్ల మాదిరిగానే ఉంటాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. దగ్గు, జ్వరం, ముక్కు దిబ్బడగా అనిపించడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటివి కనిపిస్తాయి. వైరస్ తీవ్రత ఎక్కువగా ఉన్నవారిలో బ్రాంకైటిస్, నిమోనియాకు దారితీయవచ్చు. వ్యాధి లక్షణాలు బయటకు కనిపించడానికి మూడు నుంచి ఆరు రోజులు పడుతుంది. అమెరికాకు చెందిన సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ ప్రకారం.. చిన్నారులు, వృద్ధులు, బలహీనమైన రోగనిరోధక శక్తి కలిగిన వ్యక్తులు దీనిబారినపడే అవకాశాలు ఎక్కువ.

**అప్రమత్తమైన భారత్ :** చైనాలో హ్యూమన్ మెటానిమోవైరస్ సహా పలు శ్వాసకోశ వ్యాధులు విజృంభిస్తున్నాయన్న వార్తలతో భారత్ ఇప్పటికే అప్రమత్తమైంది. ఇటీవలే డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ అధ్యక్షతన జాయింట్ మానిటరింగ్ గ్రూప్ సమావేశం నిర్వహించింది. శీతాకాలంలో చోటుచేసుకున్న మార్పుల కారణంగానే చైనాలో ఇన్‌ఫ్లూయెంజా, ఆర్ఎస్‌వీ, హెచ్‌ఎంపీవీ తరహా వైరస్‌లు వ్యాప్తి చెందుతున్నాయని జేఎంజీ తేల్చింది. భారత్‌లో అంత ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొంది. ముందస్తు చర్యల్లో భాగంగా ఇప్పటికే వివిధచోట్ల ఆర్ఎస్ఏ, హెచ్‌ఎంపీవీ తదితర పరీక్షలు చేస్తున్నట్లు ఆరోగ్యశాఖ వెల్లడిరచింది. ఒకవేళ శ్వాసకోశ వ్యాధులు అనుకోకుండా పెరిగినా ఎదుర్కొనేందుకు సంసిద్ధంగా ఉన్నట్లు తెలిపింది.

**కుంభమేళాకు పొంచి ఉన్న వైరస్ ముప్పు**

ఈనెల 13 నుంచి జరగబోయే కుంభమేళాకు ఈ వైరస్ ముప్పు పొంచి ఉందనే ఆందోళన సర్వత్రా వ్యక్తమవుతోంది.

వైరస్‌కు కారణమైన చైనాలోని పలు ఆసుపత్రులు రోగులతో నిండిపోయాయి. ఈ వైరస్ సంక్రమణ గత 10 రోజుల్లో 600 రెట్లు పెరిగింది. తాజాగా భారత్‌లో ఈ వైరస్‌కు సంబంధించిన రెండు కేసులు నమోదయ్యాయి. ఈ నేపథ్యంలో లక్షలాదిమంది తరలివచ్చే కుంభమేళాపై ఈ వైరస్ ముప్పు పొంచి ఉందనే ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ ముప్పును ఎదుర్కోవాలంటే చ్కెనా నుంచి భారత్ వచ్చే వారిపై నిషేధం విధించాలని ఇప్పటికే సాధువులు విజ్ఞప్తి చేశారు. చ్కెనా నుంచి వచ్చే విమానాలను తక్షణమే నిషేధించాలని అఖిల భారతీయ అఖాఢా పరిషత్ అధ్యక్షుడు మహంత్ రవీంద్ర పూరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కుంభమేళాకు వచ్చే వారి సంఖ్యను పరిగణనలోకి తీసుకుంటే ఈ ముప్పును విస్మరించలేమని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసీఎంఆర్) పేర్కొంది. ఈ నేపథ్యంలోనే కుంభమేళాలో వైరస్‌ను ఎదుర్కొనేందుకు అవసరమైన పలు ఏర్పాట్లు చేస్తున్నారు. ఎలాంటి విపత్తున్కెనా ఎదుర్కొనేందుకు 100 పడకల ఆసుపత్రి సిద్ధం చేశారు. వైద్యులు, ఇతర సిబ్బందిని రౌండ్ ది క్లాక్ ఆస్పత్రులలో ఉండేలా చూస్తున్నారు. 2019 నవంబర్‌లో కరోనా వైరస్ పుట్టినప్పుడు, అది ప్రపంచమంతటా పెను సంక్షోభాన్ని సృష్టిస్తుందని ఎవరూ గ్రహించలేదు. నాడు ఈ వైరస్‌ను దాచేందుకు చ్కెనా తీవ్రంగా ప్రయత్నించింది. అయితే చైనా కుట్ర ప్రపంచానికి తెలిసిపోయింది. 2019 జనవరిలో తొలిసారిగా కరోనా భారతదేశానికి వచ్చింది. తరువాత వైరస్ వ్యాప్తిని అదుపు చేసేందుకు ఆ ఏడాది మార్చిలో దేశంలో లాక్‌డౌన్ విధించారు. తాజాగా హెచ్‌ఎంపీవీ వ్యాప్తి దరిమిలా యూపీలోని అలహాబాద్ మెడికల్ అసోసియేషన్.. చైనా నుంచి వచ్చే ప్రయాణీకులందరికీ స్క్రీనింగ్ అవసరమని ప్రభుత్వానికి సూచించింది.

## ఎమర్జెన్సీ పరిస్థితులను గుర్తు చేస్తున్నాయి!



**విల్లివాకం న్యూస్:** తమిళనాడు శాసనసభ తొలి సమావేశాలు సోమవారం ప్రారంభమయ్యాయి. గవర్నర్ ఆర్.ఎన్. రవి దాదాపు 45 నిమిషాల పాటు ప్రసంగిస్తారని భావించారు, కానీ ఆయన కేవలం మూడు నిమిషాల్లో సభ నుండి వాకౌట్ చేశారు. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కాగానే జాతీయ గీతాన్ని ఆలపించకపోవడాన్ని నిరసిస్తూ గవర్నర్ ఆర్ఎన్ రవి వాకౌట్ చేశారు. దీన్ని వివిధ రాజకీయ పార్టీలు ఖండిస్తున్నాయి. ఈ సందర్భంగా గవర్నర్ హౌస్ ఈ విధంగా వెల్లడించింది. తమిళనాడు విధాన సభలో నేటి కార్యక్రమాలు ఎమర్జెన్సీ పరిస్థితులను గుర్తు చేస్తున్నాయి. దీనికి సంబంధించి గవర్నర్ హౌస్ తన ఎక్స్ సైట్ పేజీలో ఇలా పేర్కొంది. తమిళనాడు రాష్ట్ర అసెంబ్లీ కార్యకలాపాలపై సోమవారం జరిగిన మొత్తం వివాదం దేశంలోని నాటి అత్యవసర పరిస్థితిని గుర్తు చేస్తున్నాయి.

## ప్రధాని మోదీతో సత్య నాదెళ్ల భేటీ



కృత్రిమ మేధను విస్తరించడంలో భారత్‌తో కలిసి పనిచేస్తామని మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్ల పేర్కొన్నారు. భారత్‌ను ఏఐ-ఫస్ట్‌గా రూపొందించడం కోసం పనిచేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రతి భారతీయుడు వీటి ప్రయోజనాలను పొందేందుకు వీలుగా తమ సేవలను విస్తరిస్తామన్నారు. ప్రధాని మోదీతో భేటీ అనంతరం ఈ మేరకు ట్వీట్ చేశారు. సత్య నాదెళ్లతో భేటీ కావడంపై ప్రధాని మోదీ స్పందించారు. టెక్నాలజీ, ఇన్నోవేషన్, ఏఐ తదితర అంశాలపై తాము చర్చించామన్నారు. భారత్‌లో మైక్రోసాఫ్ట్ విస్తరణ, పెట్టుబడుల ప్రణాళిక గురించి తెలుసుకోవడం సంతోషంగా ఉందన్నారు. ప్రధాని మోదీతో అమెరికా జాతీయ భద్రతా సలహాదారు జేక్ సలీవాన్ భేటీ అయ్యారు. ఈ భేటీ గురించి ప్రధాని 'ఎక్స్' (ట్విటర్) వేదికగా షేర్ చేసుకున్నారు. భారత్- అమెరికా మధ్య సహకారం ఉన్నత శిఖరాలకు చేరిందన్నారు. "సాంకేతికత, రక్షణ, అంతరిక్షం, బయోటెక్నాలజీ, కృతిమమేధ రంగాలు సహా.. భారత్- అమెరికాల మధ్య అంతర్జాతీయ వ్యూహాత్మక భాగస్వామ్యం ఉన్నత శిఖరాలకు చేరుకుంది. ఇరుదేశాల ప్రయోజనాలతో పాటు ప్రపంచ అభివృద్ధి కోసం భారత్- అమెరికాల మధ్య సహకారాన్ని మరింత బలోపేతం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నాం" అని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. అంతకుముందు, ఐఐటీ-దిల్లీలో ప్రసంగించిన జేక్ సలీవాన్.. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో శాంతి, సుస్థిరతలకు భారత్- అమెరికా మధ్య సహకారం కీలకమని వ్యాఖ్యానించారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ హయాంలో అప్పటి అమెరికా అధ్యక్షుడు జార్జ్ బుష్‌తో అణు ఒప్పందం కుదిరిందని.. రెండు దశాబ్దాలు గడుస్తున్నా అది ముందుకు సాగలేదన్నారు.

## రద్దీ ప్రదేశాల్లో మాస్కు ధరించండి

**బెంగళూరు:** కర్ణాటక రాజధాని బెంగళూరు నగరంలో ఇద్దరు చిన్నారులకు హెచ్‌ఎంపీవీ వైరస్ సోకడంతో అక్కడి ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ వైరస్ కొవిడ్‌లా వ్యాప్తి చెందేది కాదని.. అందువల్ల ఎవరూ భయపడొద్దని విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు అడ్వైజరీని విడుదల చేసింది. రద్దీగా ఉండే ప్రదేశాల్లో ప్రదేశాల్లో మాస్కులు ధరించాలని కోరింది. ఈ శ్వాసకోశ సంబంధిత వైరస్ ప్రాథమికంగా పిల్లలపై ప్రభావం చూపిస్తుందని, వారిలో సాధారణంగా జలుబు వంటి ఇన్ఫెక్షన్లకు కారణమవుతుందని డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అడ్వైజరీలో పేర్కొంది. ఇన్‌ఫ్లూయెంజాలాంటి అనారోగ్యం, తీవ్రమైన ఆక్యూట్ రెస్పిరేటరీ ఇన్ఫెక్షన్ల వంటి కేసులను రిపోర్టు చేయాలని రాష్ట్రంలోని ఆస్పత్రులకు ఆదేశాలు జారీ చేసింది. ఈ వైరస్ వ్యాప్తిని కట్టడి చేసేందుకు పలు సూచనలు చేసింది. ఎవరైనా దగ్గు, తుమ్మిన సమయంలో నోరు, ముక్కును కప్పి ఉంచుకోవాలని, తరచూ సబ్బుతో చేతులను శుభ్రం చేసుకోవాలని డీఎంఈ సూచించింది. ఈ వైరస్ లక్షణాలు ఉన్నవారు, రోగులకు సన్నిహితంగా ఉన్నవారు బహిరంగ ప్రదేశాలకు దూరంగా ఉండాలని విజ్ఞప్తి చేసింది. వాడిన టిష్యూ పేపర్లు తిరిగి ఉపయోగించొద్దని.. రుమాలు, తువ్వాలును షేర్ చేసుకోవద్దని కోరింది. అలాగే, బహిరంగ ప్రదేశాల్లో ఉమ్మి వేయొద్దని ప్రజలకు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేసింది.



**డీఎంఈ తెలిపిన వివరాల ప్రకారం..** హెచ్‌ఎంపీవీ సోకితే దగ్గు, జ్వరం, ముక్కు దిబ్బడ, శ్వాసతీసుకోవడంలో ఇబ్బంది వంటి ఫ్లూలాంటి లక్షణాలు కనబడతాయి. మరింత తీవ్రమైన కేసుల్లో అయితే ముఖ్యంగా చిన్న పిల్లలు, వృద్ధులు, రోగనిరోధక శక్తి లేనివారిలో ఇది బ్రాంకైటిస్, నిమోనియాకు దారితీయొచ్చని తెలిపింది. హెచ్‌ఎంపీవీకి నిర్దిష్టమైన యాంటీ వైరల్ చికిత్స, టీకాలు అందుబాటులో లేవన్న డీఎంఈ.. తగిన విశ్రాంతి, శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచు కోవడం వంటి చర్యలు కొంత ఉపశమనం కలిగిస్తాయని తెలిపింది. తీవ్రమైన కేసుల్లో అయితే, ఆస్పత్రిలో చేరి ఆక్సిజన్ థెరపీ, ఐవీఫ్లూయిడ్స్ అవసరమవుతాయని పేర్కొంది.




## ఒకేసారి 105 మంది విద్యార్థులు

# యోగా ప్రపంచ రికార్డు

**విల్లివాకం న్యూస్:** ప్రయివేటు యోగా శిక్షణ కేంద్రానికి చెందిన విద్యార్థులు 105 మంది అర్థ మచ్చేంద్ర ఆసనంలో ఏకంగా 10 నిమిషాల పాటు నిలబడి ప్రపంచ రికార్డు బుక్‌లోకి ఎక్కారు. గుమ్మిడిపూండిలోని శ్రీ శంకరి యోగా ట్రైనింగ్ సెంటర్ మరియు ఇండియన్ యోగా అసోసియేషన్ తమిళనాడు చాప్టర్ సంయుక్తంగా యోగా వరల్డ్ రికార్డ్ ఈవెంట్‌ను నిర్వహించాయి. ఈ కార్యక్రమానికి గుమ్మిడిపూండి యూనియన్ కమిటీ అధ్యక్షుడు శివకుమార్ అధ్యక్షత వహించగా, మదన్‌లాల్ కెమాని వివేకానంద విద్యాలయ పాఠశాల ప్రిన్సిపాల్ జగతాంబిక, మహర్షి విద్యా మందిర్ పాఠశాల ప్రిన్సిపాల్ తిలగ విశిష్ట అతిథులుగా పాల్గొన్నారు. యోగా సెంటర్ వ్యవస్థాపకురాలు, శిక్షకురాలు సంధ్య ఆధ్వర్యంలో కళ్యాణ మండపంలో జరిగిన ఓ కార్యక్రమంలో 105 మంది విద్యార్థులు ఏకకాలంలో అర్థ మచేంద్ర ఆసనంలో 10 నిమిషాల పాటు నిలబడి ప్రపంచ రికార్డు సృష్టించారు. వారి విజయాన్ని వరల్డ్ వైట్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చేర్చారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులు మరియు శిక్షణా కేంద్రానికి పతకాలు మరియు ప్రపంచ సాఫల్య ధృవీకరణ పత్రాలను అందజేశారు. బుక్ ఆఫ్ రికార్డ్స్ న్యాయనిర్ణేత సిందుజ వినీత్ చేతుల మీదుగా వీటిని ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో 300 మందికి పైగా పాల్గొని విద్యార్థులను ఉత్సాహపరిచారు.










వేలూరు కలెక్టర్ కార్యాలయ ఆవరణంలో జిల్లా ఎన్నికల అధికారి సుబ్బులక్ష్మి 2025వ సంవత్సరం ప్రత్యేక ఓటర్ల జాబితాను వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధుల ఆధ్వర్యంలో సోమవారం ఉదయం విడుదల చేశారు ఇందులో జడ్పీ చైర్మన్ బాబు అనా డీఎంకే పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్ ఆర్ కే అప్పు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ పిపి చంద్రప్రకాష్ వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు -వేలూరు

## డీఎంకే ఆధ్వర్యంలో ఘనంగా సమానత్వ పొంగల్ వేడుక



**సెంగుండ్రం న్యూస్:** చెన్నై ఈశాన్య జిల్లా మాధవరం నియోజకవర్గంలోని విల్లివాక్కం నార్త్ యూనియన్ డీఎంకే ఆధ్వర్యంలో మొరై వీరాపురం పార్కవనతమ్మన్ చెరువు వద్ద ఘనంగా సమానత్వ పొంగల్ వేడుక నిర్వహించబడింది. యూనియన్ కార్యదర్శి మొరై కో. దయాళన్ నేతృత్వంలో ఈ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చెన్నై ఈశాన్య జిల్లా కార్యదర్శి, మాధవరం ఎమ్మెల్యే ఎస్. సుదర్శనం ముఖ్య అతిథిగా పాల్గొని వేడుకలను ప్రారంభించి సంక్షేమ కార్యక్రమాలను చేపట్టారు. వేడుకల్లో మొరై పంచాయతీ కౌన్సిల్ చైర్మన్ మొరై ఆర్. దివాకరన్, జిల్లా ఉప కార్యదర్శి ఎం. ఇరసేంద్రన్, యూనియన్ కౌన్సిల్ అధ్యక్షుడు పి. ఏజుమలై, ఇతర నాయకులు, యూనియన్ సభ్యులు, ప్రజాప్రతినిధులు, మరియు యువజన బృందం సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. 250 మందికి పైగా మహిళలు చెరువు చుట్టూ చేరి వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## డీఎంకే ఆధ్వర్యంలో అంతర్ రాష్ట్ర కబడ్డీ పోటీలు ఘనంగా నిర్వహణ

**సెంగుండ్రం, న్యూస్:** తమిళనాడు ఉపముఖ్య మంత్రి ఉదయనిధి స్టాలిన్ జన్మదినాన్ని పురస్కరించుకుని, మాధవరం నార్త్ రీజియన్ డీఎంకే ఆధ్వర్యంలో అంతర్ రాష్ట్ర కబడ్డీ టోర్నమెంట్ ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలు పుజల్ ఎం. నారాయణన్ నేతృత్వంలో వడపెరుంబాక్ 17వ సర్కిల్‌లో జరిగాయి. ఈ టోర్నమెంట్‌లో తమిళనాడు రాష్ట్రం నుండి పుదుకోట్టై, కడలూరు, సేలం, వెల్లూరు, తిరువళ్లూరు, చెన్నై, కాంచీపురం జట్లు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి తాడ, నెల్లూరు జట్లు సహా మొత్తం 32 జట్లు పాల్గొన్నాయి. పోటీల్లో విజేతలకు చెన్నై ఈశాన్య జిల్లా కార్యదర్శి, మాధవరం ఎమ్మెల్యే ఎస్. సుదర్శనం మరియు ఉత్తర చెన్నై పార్లమెంటు సభ్యుడు, డాక్టర్ కళానిధి వీరాసామి బహుమతులను అందజేశారు. కబడ్డీ



క్రీడాకారులకు మాధవరం నార్త్ రీజియన్ డీఎంకే కార్యదర్శి పుజల్ ఎం. నారాయణన్ అభినందనలు తెలిపారు. పోటీల్లో పాల్గొన్న ప్రతి క్రీడాకారుడికి మధ్యాహ్న భోజనం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా పాలనాధికారులు కురింజి గణేశన్, రామకృష్ణన్, సర్కిల్ కార్యదర్శులు కరుణాకరన్, తామరైచెల్వన్, కన్నప్పన్, బాబు, అజయ్తెన్నవన్, మైఖేల్ తదితరులు పాల్గొన్నారు.

## గవర్నర్‌ను కాపాడే ఏఐఏడీఎంకే-బీజేపీ నకిలీ కూటమి

**అన్నానగర్:** తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్. రవిని బీజేపీ-ఏఐఏడీఎంకే కూటమి కాపాడు తుందని, ద్రావిడ సంప్రదాయాలను అవమానిం చడం సహించబోమని డీఎంకే ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆర్.ఎస్. భారతి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గవర్నర్ రవి అసెంబ్లీలో తమిళ్ థాయ్ గ్రీటింగ్‌ను అవమానించారని ఆరోపించారు. జాతీయ గీతంపై అభ్యంతరం వ్యక్తం చేసి సభను వదిలివెళ్లడం తప్పు అని పేర్కొన్నారు. గవర్నర్‌ను వ్యతిరేకిస్తూ దేశవ్యాప్త నిరసనలకు డీఎంకే నాయకత్వం వహిస్తుందని స్పష్టం చేశారు. ఏఐఏడీఎంకే-బీజేపీ Tamil Nadu




ప్రక్షిప్తాలను బట్టబయలు చేస్తామని హెచ్చరించారు. "గవర్నర్ తమిళనాడు వదిలిపెట్టాలి" అనే డిమాండ్ డీఎంకే వర్గం నుంచి మళ్లీ వెల్లువెత్తుతోంది.

తెలుగు న్యూస్ టైమ్స్



# అన్నాడీఎంకే మాజీ మంత్రి రాజేంద్ర బాలాజీపై కేసును సీబీఐకి అప్పగించాలని హైకోర్టు ఆదేశం

**అన్నానగర్ న్యూస్:** ఆవిన్ కంపెనీలో ఉద్యోగాలు ఇప్పిస్తానని చెప్పి 33 మందిని మోసం చేసిన కేసులో ఛార్జ్‌షీట్‌ను త్వరగా దాఖలు చేసేలా ఆదేశించాలని కోరుతూ అన్నాడీఎంకే మాజీ మంత్రి రాజేంద్ర బాలాజీ కేసును సీబీఐకి అప్పగించాలని మద్రాసు హైకోర్టు విరుదునగర్ జిల్లా క్రైం బ్రాంచ్‌ను ఆదేశించింది.ఈ కేసులో చార్జిషీట్ దాఖలు చేయాలన్న ఆదేశాలను అమలు చేయనందున సుప్రీంకోర్టు ఈ ఆదేశాలు జారీ చేసింది. విరుదునగర్ జిల్లా క్రైం బ్రాంచ్ తరపున హాజరైన న్యాయవాది రాజేంద్ర బాలాజీపై కేసు పెట్టేందుకు ప్రభుత్వం నుంచి అనుమతులు పొందే ప్రక్రియను చేపట్టామన్నారు. అందుకు కోర్టు ఆదేశాలను అమలు చేసేందుకు తమిళనాడు పోలీసులకు సమయం లేదని అధిపతి తెలిపారు.గత అన్నాడీఎంకే హయాంలో డెయిరీ శాఖ మంత్రిగా



పనిచేసిన రాజేంద్ర బాలాజీపై విరుదునగర్ జిల్లా క్రైం బ్రాంచ్ పోలీసులు ఆవిన్ కంపెనీతోపాటు ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాలు ఇప్పిస్తానని చెప్పి 33 మందిని మోసం చేశారు.ఈ కేసులో తదుపరి విచారణ జరిపి త్వరగా చార్జిషీటు దాఖలు చేసేలా ఆదేశించాలని నల్లతంబి అనే వ్యక్తి మద్రాసు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

## గవర్నర్ రాజీనామా చేయాలి: సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి షణ్ముగం డిమాండ్



**గిండి:** తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్. రవి ప్రజాస్వామ్య సంప్రదాయాలను అపహాస్యం చేస్తున్నారని సీపీఐ (ఎం) తీవ్ర విమర్శలు చేసింది. ఈ క్రమంలో సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి బి. షణ్ముగం ఒక ప్రకటన విడుదల చేశారు.

**ప్రకటనలో ముఖ్యాంశాలు:** గవర్నర్ ఆర్.ఎన్. రవి తమిళనాడు శాసనసభ సంప్రదాయాలను గౌరవించకుండా, చట్టబద్ధమైన విధులను నిర్వర్తించకుండానే శాసనసభ నుంచి వాకౌట్ చేయడం తీవ్రంగా ఖండించబడింది. తమిళనాడు శాసనసభలో తమిళ్ థాయ్‌కు నమస్కారం చేసి, చివరలో జాతీయ గీతాన్ని ఆలపించడం ఆనవాయితీగా కొనసాగుతోంది. కానీ గవర్నర్ ఈ సంప్రదాయాలను మన్నించడం లేదని పేర్కొన్నారు. గతంలోనూ గవర్నర్ రవి రాజకీయ ఉద్దేశాలతో వాకౌట్ చేసిన విషయాన్ని తమిళనాడు ప్రజలు గమనించారని తెలిపారు. సీపీఐ (ఎం) డిమాండ్: గవర్నర్ ఆర్.ఎన్. రవి తన పదవికి వెంటనే రాజీనామా చేయాలి. గవర్నర్ నిర్ణయం తీసుకోకపోతే, కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగాన్ని ధిక్కరిస్తున్నందున ఆయనను తిరిగి పిలిపించుకోవాలని సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యవర్గం డిమాండ్ చేసింది.

# ఇండియన్ క్లాసికల్ మ్యూజిక్ స్కూల్ ప్రారంభం

**విల్లివాకం న్యూస్:** సంగీత పరిశ్రమలో 20 సంవత్సరాలకు పైగా అనుభవం ఉన్న నిష్ణాత గాయని పాయల్ రాయ్ గంగూలీ. ఈమె చికాగోలో సింగింగ్ క్లాస్ ను ప్రారంభించారు. నైటింగేల్ ఆఫ్ చికాగోలాండ్ అని పిలువబడే ఆమె పశ్చిమ బెంగాల్‌కు చెందినది. తన సంగీత పాఠశాల ద్వారా యువ తరానికి భారతీయ శాస్త్రీయ మరియు సూఫీ సంగీతాన్ని పరిచయం చేయాలనే లక్ష్యంతో ఉన్నారు. ఆమె మోహన్‌లాల్ మిశ్రా, దీపక్ మిశ్రా మరియు పూండి మహారాజ్ సంగీత విద్యాపథ్ వంటి ప్రముఖుల మార్గదర్శకత్వంలో శిక్షణ పొందింది. అలాగే, ఆమె సూఫీ సంగీతం మరియు గజల్స్‌లో తన నైపుణ్యాలను మెరుగుపరుచుకుంది. తన కెరీర్ మొత్తంలో, పాయల్ రాయ్ గంగూలీ గ్లోబల్ మ్యూజిక్ ఐకాన్ మరియు ఇంటర్నేషనల్ ఇండియన్ ఐకాన్‌తో సహా అనేక ప్రతిష్టాత్మక అవార్డులను సంపాదించుకుంది. సంగీతం పట్ల ఆమెకున్న అభిరుచి మరియు నిరంతర శిక్షణ ఆమె విజయంలో ముఖ్యమైన పాత్ర పోషించింది. ఆమె




ప్రఖ్యాత సంగీత స్వరకర్త రంజిత్ భట్టాచార్య నుండి మార్గదర్శకత్వం పొందింది. బెంగాలీ సంస్కృతిలో అత్యంత ప్రతిష్టాత్మకమైన భాగమైన రవీంద్ర సంగీతం కోసం సౌమిత్ర రాయ్ నేతృత్వంలోని వర్క్‌షాప్‌లతో సహా పాల్గొంది. ప్రస్తుతం, ఆమె కొత్త గానం తరగతులతో, ఆమె ఒక స్టార్ లాగా ఎలా పాడాలో ఇతరులకు నేర్పించడం మరియు తరువాతి తరం సంగీత ప్రియులతో తన జ్ఞానం మరియు అనుభవాన్ని పంచుకోవడం లక్ష్యంగా పెట్టుకుంది.

## భద్రతా బలగాల వాహనం పేల్చివేత.. 9 మంది జవాన్లు మృతి

ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో మావోయిస్టులు ఘాతుకానికి పాల్పడ్డారు. కుత్రు అటవీ ప్రాంతంలో భద్రతాబలగాలు ప్రయాణిస్తున్న వాహనాన్ని మందుపాతర పెట్టి పేల్చివేశారు. ఈ ఘటనలో 9 మంది జవాన్లు మృతి చెందగా.. పలువురికి గాయాలయ్యాయి. ఐఈడీ పేలిన సమయంలో వ్యాన్‌లో 15 మంది జవాన్లు ఉన్నట్లు సమాచారం. క్షతగాత్రులను బీజాపూర్ జిల్లా ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. భద్రతా బలగాలు ప్రయాణిస్తున్న వాహనం కుత్రు అటవీప్రాంతంలోని ఓ మార్గం వద్దకు రాగానే.. మావోయిస్టులు మందుపాతరను పేల్చారు. ఈ క్రమంలో రోడ్డుపై భారీ గుంత ఏర్పడింది. పోలీసువాహనం తుక్కుతుక్కైంది. దంతెవాడ, నారాయణ్‌పుర్, బీజాపూర్ సరిహద్దుల్లో పోలీసులతో కలిసి సంయుక్త ఆపరేషన్ నిర్వహించి.. తిరిగి వెళ్తుండగా దారిలో కాపు కాసిన మావోయిస్టులు ఐఈడీని పేల్చారు. గత కొన్నాళ్లుగా ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల ఏరివేతను భద్రతా బలగాలు ముమ్మరం చేశాయి. శనివారం అర్ధరాత్రి ఛత్తీస్‌గఢ్ లోని బస్తర్ ప్రాంతంలో భద్రతా దళాలు, మావోయిస్టులకు మధ్య జరిగిన కాల్పుల్లో నలుగురు మావోయిస్టులు మృతి చెందగా.. ఓ కానిస్టేబుల్ ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సోమవారం భద్రతా దళాలు మావోయిస్టుల కోసం గాలిస్తున్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఘటనపై ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణు దేవ్ సాయి మాట్లాడుతూ జవాన్ల మృతిపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నక్సలిజానికి వ్యతిరేకంగా జవాన్లు బలంగా పోరాడుతున్నారని వెల్లడించారు. ఈ దారుణానికి పాల్పడిన వారిని వదిలే ప్రసక్తే లేదన్నారు. 2026 మార్చి నాటికి నక్సలిజాన్ని పూర్తిగా నిర్మూలించేలా చర్యలు తీసుకుంటామని హోంమంత్రి అమిత్ షా మాటిచ్చారని గుర్తు చేశారు. త్వరగా ఆయన సంకల్పం నెరవేరాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు.

**దిల్లీ:** దేశంలో మూడు హ్యూమన్ మెటానిమో వైరస్ కేసులు నమోదు కావడంపై ఆందోళన వ్యక్తమవుతున్న వేళ కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జేపీ నడ్డా స్పందించారు. ఈ వైరస్ కొత్తదేమీ కాదని.. ఎవరూ భయపడాల్సిన అవసరం లేదన్నారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు ఆరోగ్యశాఖతో పాటు ఐసీఎంఆర్, ఎన్‌సీడీసీ నిశితంగా గమనిస్తు న్నాయ న్నారు. ఈ మేరకు ఆయన ప్రత్యేక వీడియోను విడుదల చేశారు. ‘‘హెచ్‌ఎంపీవీ కొత్త వైరస్ కాదని ఆరోగ్య రంగ నిపుణులు స్పష్టంచేశారు. ఈ వైరస్‌ని 2001లో గుర్తించారు. చాలా ఏళ్లుగా ఇది ప్రపంచ వ్యాప్తంగా వ్యాప్తిలో ఉంది. గాలి, శ్వాసప్రక్రియ ద్వారా ఇది వ్యాపిస్తుంది. అన్ని వయసుల వారినీ ప్రభావితం చేస్తుంది.


శీతాకాలం, వసంత రుతువు ప్రారంభంలో ఈ వైరస్ వ్యాప్తి ఎక్కువగా ఉంటుంది. ఇటీవల వచ్చిన నివేదికల ప్రకారం.. చైనాలో ఈ వైరస్ కేసులు పెరుగుతున్నాయి. ఆరోగ్య మంత్రిత్వ శాఖ, ఐసీఎంఆర్, నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ చైనాతో పాటు పొరుగు దేశాల్లో పరిస్థితిని నిశితంగా గమనిస్తున్నాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ సైతం ఈ పరిస్థితిని గమనంలోకి తీసుకొని.. త్వరలోనే నివేదికను మనకు షేర్ చేస్తుంది.

## హెచ్‌ఎంపీవీ కొత్త వైరస్సేం కాదు..

ఐసీఎంఆర్, ఇంటిగ్రేటెడ్ డిసీజ్ సర్వైలెన్స్ ప్రోగ్రామ్‌తో మన దేశంలోని శ్వాసకోశ వైరస్‌లకు సంబంధిత డేటాను సమీక్షించాయి. సాధారణ వ్యాధికారక వైరస్‌లలో ఏ విధమైన పెరుగుదల నమోదు కాలేదు. ఈ పరిస్థితిపై సమీక్షించేందుకు జనవరి 4న డైరెక్టర్ ఆఫ్ జనరల్ ఫర్ హెల్త్ సర్వీసెస్ అధ్యక్షతన జాయింట్ మానిటరింగ్ సమావేశం జరిగింది. దేశంలోని ఆరోగ్య వ్యవస్థలు, నిఘా నెట్‌వర్క్‌లు అప్రమత్తంగా ఉన్నాయి. పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ.. ఆరోగ్యపరమైన సవాళ్లపై తక్షణ స్పందించేందుకు సిద్ధంగా ఉన్నాం. అందువల్ల భయపడాల్సిన అవసరం లేదు. పరిస్థితిని నిశితంగా గమనిస్తున్నాం.’’ అని నడ్డా పేర్కొన్నారు.

Work From Home
ఇంట్లోనే ఉంటూ నెలకు
20,000 నుంచి 50,000
వరకు సంపాదించుకునే
మంచి అవకాశం కలదు
Male & Female
22 Years ఉన్నవాళ్లు అందరూ అర్హులే
Ph : 6303158807
మాట్లాడే విధానం బాగుండాలి, & కనీసం 3 గంటలు పని చేస్తాను అని అనుకున్న వాళ్ళు మత్రమే కావాలి & distabance ఉండకూడదు,
నిజంగా కష్టాల్లో ఉన్నవాళ్లు లేదా జాబ్ చేస్తు ఇది part time గా చేసుకొని డబ్బులు సంపాదించాలి అని అనుకున్న
వాళ్లు మత్రమే Contact అవ్వండి Thank you

With best compliments from
Rtn, J.S.K. Naidu
Proprietor
9840066772



NATIONAL INDUSTRIAL SECURITY AGENCY
Specialized in security services
The best & Reliable Security Services for
Institutions
Industries
Commercial Offices
Apartments
Bungalows
Hospitals
Banks
Bouncer Ceremonial Functions & Events



JSK SECURITY SERVICES (P) LTD
Specialized in investigation of



Matrimonial
Thefts
Finger Prints
Pre & Pro Bio Data of Employees
Company records of Employees
NISA SECURITY
No.28/24, 1st Main Road, Jai Nagar, Arumbakkam, Ch-106
Ph: 044-43531187 | Mobile: 98400 39394 | 98400 28888
E-Mail: nisaagency01@gmail.com
15

# గవర్నర్ ప్రసంగించకుండా వెళ్లిపోవాలని ప్లాన్ చేశారు



**గిండి న్యూస్:** ఈ ఏడాది తొలి అసెంబ్లీ సమావేశాలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ తొలి సమావేశంలో గవర్నర్ ఆర్ఎన్ రవి ప్రసంగించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో సభ ప్రారంభానికి ముందు జాతీయ గీతం ఆలపించాలని గవర్నర్ ఆర్ఎన్ రవి అన్నారు. అయితే ముందుగా తమిళ థాయ్ గ్రీటింగ్ పాడారు. దీనిపై అసంతృప్తి వ్యక్తం చేసిన గవర్నర్ ఆర్ఎన్ రవి సభ ప్రారంభమైన కొద్దిసేపటికే ఆయన ప్రసంగించకుండానే అసెంబ్లీ నుంచి వెళ్లిపోయారు. దీంతో సభలో తీవ్ర ఉత్కంఠ నెలకొంది.సమావేశానికి ముందు అన్నాడీఎంకే అసెంబ్లీని సందర్శించింది. అన్నా యూనివర్సిటీ సమస్యను ప్రస్తావించిన ఎమ్మెల్యేలు "యార్ అంద సార్? అనే పదాలతో కూడిన బ్యాడ్జీలు ధరించారు . అలాగే, అసెంబ్లీలో అన్నా యూనివర్సిటీ విద్యార్థినిపై లైంగికదాడి ఘటనకు సంబంధించి ఎన్‌ఫోర్స్‌మెంట్‌లో నిమగ్నమయ్యారు. అనంతరం వారిని అసెంబ్లీ నుంచి బయటకు పంపించారు.ఈ నేపథ్యంలో అసెంబ్లీ ఆవరణలో అన్నాడీఎంకే విలేకరులతో సమావేశమైంది. ప్రధాన కార్యదర్శి, ప్రతిపక్ష నేత ఎడప్పాడి పళనిస్వామి మాట్లాడుతూ.. గవర్నర్ పట్టించుకోలేదు. ఆయన ప్రసంగించకూడదని , సభ నుంచి వెళ్లిపోవాలని వారు ప్లాన్ చేశారు. గవర్నర్ ప్రసంగం గాలి తీసేసిన బెలూన్ లాంటిదే కానీ లోపల ముఖ్యమైన కాన్సెప్ట్ ఏమీ లేదు. గవర్నర్ ప్రసంగంలో డీఎంకే ప్రభుత్వం స్వీయ ప్రచారం కోసం చూస్తోంది. నాలుగేళ్లుగా ఎలాంటి ప్రణాళిక లేదు. డీఎంకే కూడా అదే మాట్లాడుతోంది.అన్నా యూనివర్శిటీ విద్యార్థినిపై లైంగిక దాడి జరిగిన కేసులో యావత్ భారతదేశం 'ఎవరు సార్?' అని ప్రశ్నించింది. బాధిత విద్యార్థికి న్యాయం చేయాలని అన్నా డీఎంకే కేసు పెట్టింది. ఏఐఏడీఎంకే ప్రజాస్వామ్యయుతంగా నిరసన తెలుపుతుందని అన్నారు.

# తెలుగు క్యాలెండర్ ముద్రణ దాత తోట కృష్ణ కు ఘన సన్మానం





**గుమ్మడి పూండి న్యూస్:** యువత సాంఘిక ఆధ్యాత్మిక అభివృద్ధి సంస్థ (యువత ట్రస్ట్) 2025వ సంవత్సర తెలుగు క్యాలెండర్ ను సోమవారం ఉదయం గుమ్మిడి పూండి సమీపంలోని పాపన్న కుప్పం గ్రామంలో శ్రీ వెంకటేశ్వర ఎంటర్ప్రైజెస్ కంపెనీలో క్యాలెండర్ ముద్రణ దాత, ప్రముఖ పారిశ్రామికవేత్త తోటకృష్ణ ను శాలువా, చందనం మాలతో సత్కరించి యువత క్యాలెండర్ ను యువత సంస్థ అధ్యక్షులు సిహెచ్ ముకుందరావు అందజేశారు. గత మూడేళ్లగా యువత తెలుగు క్యాలెండర్ ముద్రణకు సహకరించి మమ్మలను ముందుకు నడిపిస్తున్న తోట కృష్ణకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా దాత తోట కృష్ణ మాట్లాడుతూ... యువత ట్రస్ట్ చేస్తున్న సేవలను కొనియాడారు, తన వంతు ఎప్పుడు సహకరిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగు వికాస సమితి ప్రధాన కార్యదర్శి వెలుగుల కృష్ణమోహన్, శ్రీ వెంకటేశ్వర ఎంటర్ప్రైజెస్ ప్రతినిధి తోట నటరాజ్, కంపెనీ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.



# ఘనంగా 'ఆదివెలమ' గెట్ టు గెదర్



**విల్లివాకం న్యూస్:** తమిళనాడు ఆది వెలమ సంఘం ఆధ్వర్యంలో గెట్ టు గెదర్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ ప్రోగ్రామ్స్ ఆదివారం ఉదయం 10:00 నుండి సాయంత్రం 4:00 గంటల వరకు ఘనంగా నిర్వహించారు. దీనికి స్థానిక పెరంబూరు, సిరువల్లూరు మెయిన్ రోడ్డు లోని బందరు ఆది వెలమ బంధు సమూహం హాలు వేదికగా నిలిచింది. ఇందులో సంఘ సభ్యులందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఇందులో ఫాన్సీ డ్రెస్ కాంపిటీషన్, డ్రాయింగ్, లెమన్ అండ్ స్పూన్, క్విజ్ పోటీలను నిర్వహించారు. ఫ్యాన్సీ డ్రెస్ కాంపిటీషన్లో మొదటి బహుమతి సోనిక, రెండవ బహుమతి సారిక, మూడో బహుమతి సుక్రిత్ అందుకున్నారు. డ్రాయింగ్ లో మొదటి బహుమతి హారిక, రెండో బహుమతి అక్షిత, మూడో బహుమతి సుక్రీత్ అందుకున్నారు. అలాగే లెమన్ అండ్ స్పూన్ లో మొదటి బహుమతి మౌనిక, రెండవదిగా ప్రసన్న (మహిళలు), మొదటి బహుమతి వరదరాజు, రెండో బహుమతి కృష్ణ ప్రసాద్, (పురుషులు) అందుకున్నారు. అలాగే క్విజ్ కాంపిటీషన్ లో మొదటి బహుమతి గురుప్రకాష్, లావణ్య, లోకేష్, కవి ప్రసన్న, రెండవ బహుమతి మౌనిక, హరికృష్ణ, వాణి సువర్చల, కిషోర్ అందుకున్నారు. మధ్యాహ్న భోజనం పి. గిరిధర్ రావు, లోకేష్, గిరి, ఎం సత్యనారాయణ, ఎం.రాదేష్ బాబు స్పాన్సర్ చేశారు. ఇందులో పి ప్రసాదరావు, ఎం హనుమంతరావు, బి గిరిధరరావు, ఎం కోటేశ్వరరావు, ఎం హరికృష్ణ, ఎం రాదేష్ బాబు, ఎం సత్యనారాయణ రాజు, సి వినోద్, లోకేష్, గిరి, రాజశ్రీ, ఎం హిమ, మారుతి, త్రిశంకర్, హనుబాబు, సివి కిషోర్, ఎమ్ మోహనకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## ఆకట్టుకున్న అన్నమయ్య సంకీర్తనలు



**విల్లివాకం న్యూస్:** చెన్నై ఆళ్వారు పేటలోగల ఎతిరాజ్ కల్యాణ మండపంలో ఆదివారం అన్నమయ్య అఖండం జరిగింది. ఇందులో తెలుగు తరుణి రాజి గోపీనాథ్ ఆధ్వర్యంలో అన్నమయ్య సంకీర్తనల ఆలాపన జరిగింది. ఇందులో దేవసేన, శైలజ, విశాలాక్షి, వసంత, మనిమేగల, రమాదేవి, పద్మావతి మొదలగువారు సంకీర్తనలను ఆలపించారు. అపర్ణ నృత్య ప్రదర్శన జరిగింది. ఇవి ఆహూతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

